


— ఎస్. పురుషోత్తమాచార్య

ఆయన దగ్గర సెలవు తీసుకుని లేచి వెంచున్న పరశురాం తన ఆఫీసు గది వంక దారి తీశాడు. అతణ్ణి మౌనంగా అనుసరించింది సుమిత్ర.

గదిలో మాటా మంతీ లేకుండా తల వంచుకుని కూర్చుని కాలివేళ్ళతో నేలమన్న తివాసీని బరుకుతూన్న సుమిత్ర వంక చూచి చిరునవ్వు నవ్వాడు పరశురాం.

"ఏమిటమ్మా సుమిత్రగారూ! తీవ్రంగా ఆలోచిస్తున్నారు?" తెలుగులో అతి సౌమ్యంగా పలకరించిన అతని వంక చురుగ్గా తల ఎత్తి చూసింది సుమిత్ర.

"మీరు. . . మీ రిక్కా డుంటారని . . ." అర్ధోక్తిలో ఆగిపోయిం దామె.

"నేను విన్నానే చెప్పాను— మీరు నన్ను వెతుక్కుంటూ వస్తారని!" అన్నా డతను నిండుగా నవ్వుతూ.

బజర్ నొక్కగానే లోని కొచ్చిన బంట్రోతును కాఫీలు తెమ్మంటూ పురమాయిస్తూన్న పరశురాంని వారించ లేకపోయింది సుమిత్ర.

"నేను మీ కెలా తెలిశానో నా కింకా అర్థం కావటం లేదు!" అంది సుమిత్ర కాఫీని సిప్ చేస్తూ.

"అందులో మిస్టరీ ఏమీ లేదు. క్లబ్లో మీ అమ్మగారికి మీ ఉద్యోగం ఎలా ఉంటుందో తెలుపుతూంటే విన్నాను" అన్నా డతను సిగరెట్ వెలిగిస్తూ, అగ్గి పుల్లని ఆష్ట్రేలో విదిలిస్తూ. ఓ క్షణం తరవాత ఆవిడ వంక తిరిగా డతను.

"అతి త్వరలో మీ కో యాప్‌ని సంపాదిస్తాను. అందాకా మీరా లాడ్జి లోనే ఉండండి. ఇక ఈ రోజుకు మీరు తిరిగి వెళ్ళండి. రేపు ఎనిమిదింటికల్లా

డ్యూటీలో ఉండండి!" అంటూ లేచా డతను.

సుమిత్ర అతని వంక కృతజ్ఞతా పూర్వకంగా చూస్తూ లేచి నించుని వెలుపలికి నడిచింది. బయట పోర్టికోలో నుంచి అప్పుడే సిటీ బుకింగ్ ఆఫీసుకు బయలుదేరనున్న డిపార్ట్‌మెంటల్ వాన్‌లో ఇంటిముఖం పట్టింది.

మర్నాడు ఉదయం సుమిత్ర ఆఫీసుకు రాగానే జీపులో ఎక్కించి హాంగర్‌కి తీసుకెళ్లాడు పరశురాం.

హాంగర్ ఆవరణలో సర్వీసింగ్‌లో ఉన్న బోయింగ్ విమానం ముందు నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు ఎయిర్-హోస్టెస్ అరుణాదేవి, ఫ్లైట్ ఇంజనీరు రాజశేఖరం. జీపుని వారికి దాపులోనే ఆపాడు పరశురాం.

"శేఖర్! ఉదయం నుంచీ కనిపించ లేదేం? మీరూ రండి, అరుణగారూ?" అంటూన్న పరశురాంని కాక జీపులో ఉన్న సుమిత్రని ఆపాదమస్తకమూ పరిశీలించడంలో నిమగ్నుడయి పోయాడు రాజశేఖర్.

"బెంగాల్ ఫ్లైట్ నుంచి దిగి ఇప్పుడే ఇలా వచ్చాను" అంది అరుణ. సుమిత్ర వంక ప్రశ్నార్థకంగా చూస్తూ.

"మీట్ యువర్ కొలీగ్ మిస్ సుమిత్రాదేవి! న్యూలీ అపాయింటెడ్ హోస్టెస్!" అంటూ పరిచయం చేశాడు పరశురాం.

అరుణ సంతోషంగా జీపు వంక పరుగెత్తి సుమిత్రతో కరచాలనం చేసింది. శేఖర్‌తోకూడా పరిచయాలు ముగిశాక పరశురాం అతని వంక తిరిగాడు.

"శేఖర్! మీ రలా వెళ్లి కూర్చోండి! నేను హాంగర్ రౌండ్ ముగించుకొస్తాను" అంటూ వెళ్లిపోయా డతను.

హాంగర్ ముందున్న కఫెటేరియా ఆవరణలోని లాన్‌లో ఉన్న గార్డెన్ ఛెయిర్స్‌లో ముగ్గురూ చేరగిలబడి పోయారు.

రన్‌వే చివరినుంచి టేకాఫ్ చేయనున్న విమానమేదో విపరీతంగా ధ్వని స్తోంది.

అరుణ కుతూహలంగా వేస్తూన్న ప్రశ్నలన్నింటికీ ఓపిగ్గా సమాధానాల్ని చెబుతూనే ఉంది సుమిత్ర. పరిసరాలతో నిమిత్తం లేనట్టుగా కుర్చీలో వెనక్కి చేరగిలబడిపోయి సుమిత్రని చూడటమే తన ధ్యేయంగా ఉండిపోయాడు శేఖర్.

పరశురాం రౌండు ముగించుకుని వస్తూంటే డెప్యూటీడైరెక్టర్ జీత్‌చంద్ దారిలో తగిలాడు. ఆ రోజు తన ఇంట్లో గెట్ టుగెదర్ ఏర్పాటు చేస్తున్నాననీ, సాయంకాలం ఏడింటికల్లా రావలసిందనీ తెలిపా డతను.

లాన్‌లోకి రాగానే జీత్‌చంద్‌కి సుమిత్రను పరిచయం చేశాడు పరశురాం. జీత్‌చంద్ పొంగిపోయాడు.

"వెరీగుడ్! ఈ రోజు ఫంక్షన్‌కి నా కింతవరకూ రీజన్ కనిపించలేదు, సుమిత్రగారూ! ఇప్పుడు కనిపించింది. మీ గౌరవార్థం మా ఇంట్లో విందను కోండి! మీరు సాయంకాలం ఏడింటి కల్లా హాజరవాలి!" అంటూ సమాధానా న్నాశించకుండా వెళ్ళిపోయా డతను.

సుమిత్ర తెల్లబోయింది.

"మరేం ఫరవాలేదు, సుమిత్రగారూ! నెల కో నాలుగు ఫంక్షన్స్‌ని ఏదో రకంగా ఏర్పాటు చేస్తుంటా డతను. డబ్బుని ఖర్చు చేయటం అతని హాబీ! ఇదీ ఒకం దుకు మంచిదేలెండి! మీ రీ వేళ సాయంకాలం అందరినీ కలుసుకునే అవకా శం ఏర్పడింది" అన్నాడు పరశురాం.

టీలు ముగిశాక ఆఫీసుగదిలో కూర్చుని ఎయిర్—హోస్టెస్ డ్యూటీ రోస్టర్‌లో సుమిత్రని ఎంటర్ చేశా డతను. ఆ వెంటనే ఆమె వంక తిరిగి, "ఈ వేళ మీరు కాశ్మీర్ ఫ్లైట్‌లో మిస్ షర్మిళతో పాటు అండర్‌స్టడీగా వెళ్ళిరండి! మళ్లీ మీరు ఇక్కడ నాలుగింటికల్లా ఉంటారు. నేను సాయంకాలం ఆరున్నరకల్లా లాడ్జిలో మిమ్మల్ని పికప్ చేసుకుంటాను. జీత్‌చంద్ ఇల్లుకూడా అక్కడికి దాపులోనే ఉంది" అంటూ ఆదేశించాడు పరశురాం.

సుమిత్ర తొలిసారిగా షర్మిళతో విమానం వంక నడిచింది.

## 2

జీత్‌చంద్ ఇంట్లో విద్యుద్దీపాలు అందంగా వెలుగుతున్నాయి. హాలంతా కోలాహలంగా ఉంది. గది నిండా నాగరికత నాట్యం చేస్తూంది. జీత్‌చంద్ ఉత్తరాది వాడయినా, వాళ్ల ఇంట్లో వంటవాడు తమిళుడు. వంటగది ముందు నించుని సాధనా జీత్‌చంద్ అయ్యరు కేదో చెబుతూంది.

"లిటిల్‌మోర్ రోగన్‌జోష్, ప్లీజ్!" అరిచాడు జోగారావు. పరశురాం ఒకట్నే వారించాడు.

"వెజిటబుల్ చాలా బాగా చేశావ్రా, శేఖర్! అయ్యర్ రంగనాథానికి నా ధన్యవాదాలు" అంటూ అయ్యర్ వంట


మరకలను మాయంచేస్తూ
ఎంతో జాగాకు వేయండి
ఏషియన్ పెయింట్స్ వాడి
మీ ఇంటిని వింత వింత
సొగసులతో తీర్చిదిద్దండి!




ఎక్కడ వేయాలనుకున్నా సరే, అనుకూలమైన
పెయింట్ — ఏషియన్ పెయింట్స్

AIYARS-AA4, 390 TL

సుమిత్ర వెళ్ళిపోవటాని కుద్యుక్తరా అయింది.

"మీా కిప్పుడే వాహనమూ అందు బాటులో ఉండదు. ఉండండి! నేనూ సప్దర్‌జంగ్ ఎయిర్ ఫీల్డ్ కెళ్ళవలసిన పనుంది. మిమ్మల్ని దోవలో డ్రాప్ చేసి వెడతాను, పదండి!" అన్నాడు శేఖర్.

జీప్‌ని నర్సింగ్ హోమ్ ముందు ఆపా డతను. వరండాలో నించుని నర్సులతో కబుర్లు చెబుతూన్న ఉమ అక్కని చూచి పరుగెత్తుకుని వచ్చి పక్కనే ఉన్న శేఖర్‌ని చూచి ఆగిపోయింది.

"మా చెల్లెలు ఉమ!" అందిసుమిత్ర.

వార్డులో పార్వతమ్మ గారు గాఢ నిద్రలో ఉన్నారు. ఆమె నా స్థితిలో కదిప లేపటం బాగుండ దన్నట్లుగా వెలుపలికి దారితీశాడు శేఖర్.

"మీారు సాయంకాలం లోదీకి మారతా రేమో? నేను మరోసారి వస్తా న్లెండి" అంటూ వెళ్ళి జీపులో కూర్చున్నా డతను.

జీపు కదిరి వెళ్ళిపోవటంతోనే సుమిత్ర వెనుదిరిగి వెళ్ళి తల్లి పక్కనే ఉన్న డాక్టర్ గారి గదిలోకి వెళ్ళింది.

ఆ సాయంకాలమే లోదీ రోడ్డులోకి మారింది సుమిత్ర. బస్ టెర్మినస్‌కి వెనక భాగంలో ఉంది ఇల్లు. మూడో అంతస్తులో ఉంది తమ వాటా. గది ముందు బాల్కనీ లాంటిది ఉంది. అక్కణ్ణుంచి చూస్తే దూరంగా ఉన్న అశోకా హోటలూ, రాష్ట్రపతి భవనాలూ కనిపిస్తున్నాయి. మరో పక్క నుంచి సప్దర్‌జంగ్ విమానాశ్రయం కనిపి స్తూంది. ఇల్లు కాస్త ఎత్తులోఉండటం వల్ల గాలి కూడా నిరాటంకంగా అన్ని గదుల్లోకీ వీస్తూంది.

"ఇల్లు నచ్చినట్లుంది!" నవ్వుతూ పలికాడు పరశురాం.

"అవునండి!" అంటూనే పరశురాం వంక ఆశ్చర్యంగా చూచింది సుమిత్ర. అతను గభాల్న లేచి బాల్కనీలోకి పరు గెత్తాడు.

బాల్కనీ పిట్టగోడ మీాది నుంచి ముందుకు వంగిన ఉమ బాలెన్సును కోల్పోయి ముందుకు పడిపోబోయింది. కాని, ఆ లోగానే ఆ పిల్ల నడుముని చేజిక్కించుకున్నాడు పరశురాం. సుమిత్ర కళ్ళలో భయాందోళనలూ, ఆగ్రహమూ చిందులు తొక్కాయి. చరచరా నడిచి ఉమ రెండు చెంపల్నీ చరిచింది.

పరశురాం ఆమె వంక తీక్షణంగా చూచాడు.

"అప్పుడే మొదలయింది అల్లరి! బుద్ధి లేకపోతే సరి! ఇంకో క్షణముంటే.. అమ్మో! నీ వా పిట్టగోడ దగ్గరి కెడితే వీపు చిట్లగొడతాను." అక్క అరుపుల్ని వింటూన్న ఉమ బిక్కమొహం వేసుకుంది.

"మార్కెటూ, బస్సూ దగ్గరాలు చాలా దగ్గర్లో ఉన్నాయి. కూరలకీ ఉమను పంపినా చాలు! భయపడవలసిన అవసరం లేదు. రోడ్లు ఎంతమాత్రమూ రద్దీగా ఉండవ్! అంతటున్నా నేనే ఏం కావాలి? మరిహ నేను వస్తాను. అరుణ గారు కన్నాట్‌ప్లేస్‌లో నా కోసం వెయిట్ చేస్తుంటారు" అంటూ లేచాడు పరశురాం.

సుమిత్ర మొహంలో రంగులు మారాయి. కాని, పైకి తెలియనీకుండా సర్దుకుని అతని వంక తిరిగి, "ఉండండి! కాఫీ తీసుకుని వెళ్ళండి!" అం దామె.

"థాంక్స్! మరోసారి!" అంటూనే లేచి వెళ్ళిపోయా డతను.

ఉమ వంక తిరిగింది సుమిత్ర. అన్య మనస్కంగా తనవంక దీర్ఘంగానే చూస్తూన్న సుమిత్రని చూచి మళ్ళీ బెదిరిపోయింది ఉమ. ఆ పిల్ల దగ్గరగా వెళ్ళి తల నిమురుతూ, "పద, ఉమా! హాస్పిటల్ కెళదాం. మరో సా రలా అక్కణ్ణుంచి క్రిందికి చూడకూడదు సుమా?" అంది సుమిత్ర లాలనగా.

ఉమ తల ఊపింది.

ఇరువురూ బస్సు స్టాపు దగ్గరి కొచ్చేసరికి వారి కక్కడ సాధన కలిసింది. ఎవరో తెలిసిన వారింటి కొచ్చి వెనక్కెడు తూందట. సుమిత్రని చూచి సంతోషంగా వచ్చి పలకరించబోయి మధ్యలోనే ఆగిపోయిం దామె. సుమిత్ర ముఖం ముభావంగా ఉన్నట్లు తోచి ఆమె తన తలని పక్కకు తిప్పుకుంటూ దూరంగానే నించుని పోయింది.

దెబ్బ తిన్నట్లుగా ఫీలయింది సుమిత్ర. గబగబా నడిచి వెళ్ళిం దామె. "మరోలా భావించకండి, సాధనా! మా అమ్మగారు హాస్పిటల్లో ఉన్నారు. అందుకని అలా ఉన్నాను" అంది ఆవిడ దగ్గరి కెళ్ళి.

బస్సు వచ్చింది. ముగ్గురూ లోని కెళ్ళి కూర్చున్నారు.

తమ లోబాటే నర్సింగ్‌హోమ్ ముందు బస్సు దిగి పోతూన్న సాధన వంక ప్రశ్నార్థకంగా చూచింది సుమిత్ర.

"పదండి! నేనూ మీా అమ్మగారిని చూసి వెడతాను" అంటూ కదిలిం దామె.

వార్డులోకి అడుగిడుతూనే ఆశ్చర్యంతో నించుని పోయింది సుమిత్ర.

పార్వతమ్మగారి బెడ్ పక్కనే ఉన్న ఓ టీపాయిమీాద కూర్చుని ఆవిడ నోట్లోకి స్పూనుతో పాలని అందిస్తూన్నాడు శేఖర్. "నమస్కారం! రండి!" అన్నా డతను తను చేస్తూన్న పని నాపకుండానే. సాధన మంచంపక్కనేనించుని శేఖర్, సుమిత్రల నదోలా చూచింది. ఆవిడ చూపుల నుంచి తప్పించుకునే ఉద్దేశ్యంతో ఉమ వంక తిరిగింది సుమిత్ర.

"ఉమా! నీళ్ళు తీసుకురా!" అంటూ మరచెంబుని ఉమ కందించింది.

(సశేషం)


ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

ఆనంద ఉగాది నవలల పోటీ

రు.11,000 బహుమతులు

ప్రతి ఏడాదివలెనే ఆనంద ఉగాది సందర్భంలోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నవలల పోటి నిర్వహిస్తున్నది. ప్రమాదీచ ఉగాది నవలల పోటీకి 11,000 రూపాయల బహుమతులు ఇచ్చాము. రచయితలను ఇతోధికంగా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఉగాది నవలల పోటీకి కూడా రు. 11,000 బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకొని పాఠకులకు ఉత్తమమైన నవలలు అందజేయాలనే మా సంకల్పం సఫలం కావడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 5,500

రెండవ బహుమతి రు. 3,300

మూడవ బహుమతి రు. 2,200

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి :

1. రచన 250 అరఠావు 8"×12" సైజు కాగితాలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయ రచనలేకాని అనువాదాలు పంపరాదు.
5. కవరుమీాద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
6. బహుమతులు పొందని రచనలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పిపంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా ఉన్న కవరు జతపరిచి పంపవలసిఉంది. లేకపోతే వాటిని తిప్పిపంపడం జరగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2'కు పంపాలి.
9. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.
10. ప్రచురణకు ఏ కలంపేరు ఉపయోగించినా, తమ అసలు పేరును విధిగా వ్రాయాలి.

ప్రథమ బహుమతి పొందిన నవల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది.

రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ :
1974 జనవరి 15